నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 5 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 5, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12




సూర్యాపేటలో కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి. వేదికపై ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు

### సీఎం కేసీఆర్ మలి విడుత ఎన్నికల ప్రచారం

## షెడ్యూల్ ఖరారు



**14న హాలియాలో బహిరంగ సభ**

**20న నకిరేకల్, నల్లగొండలో.. 21న సూర్యాపేటలో..**

**తొలి విడుతలో 8 నియోజకవర్గాల్లో పూర్తి**

నల్లగొండ ప్రతినిధి, నవంబర్4(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మలివిడుత ఎన్నికల ప్రచారం ఖరారైంది. ఈ నెల 13వ తేదీ నుంచి మొత్తం 54 బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ నెల 14న హాలియాలో మిగతా 6లో...

### సీఎం కేసీఆర్ పాలనలోనే

## కార్మికుల జీవితాల్లో వెలుగులు

**పదేండ్లలో ఎంతో ప్రగతి సాధించుకున్నాం.**

**ఆకలి చావులు అరికట్టినం.. ప్రజలందరి కడుపు నింపుతున్నం..**

**నిరంతర విద్యుత్, పుష్కలమైన నీటితో పరిశ్రమలకు తోడ్పాటు**

**ఎక్కడికక్కడ పెరిగిన ఉపాధి అవకాశాలు**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**సూర్యాపేటలో కార్మికుల ఆత్మీయ సమ్మేళనం**

3లో..

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నామని, నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం ఏర్పడుతుందన్న వారికి కండ్లు చెదిరేలా 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నిరంతర విద్యుత్‌తో పెద్ద ఎత్తున కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు అనేక సంక్షేమ పథకాలతో కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇతర ప్రాంతాలకు వలసలు ఆగిపోయాయని, చేతినిండా పని దొరకడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని చెప్పారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 4

# సంక్షేమ సర్కార్

### 20 ఏండ్లలో జరుగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేశాం..

**ఉప ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాం**

**నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడిని నేను**

**మరోసారి ఆశీర్వదించాలి**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

2లో..



నేరేడుచర్లలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**స్వరాష్ట్రంలో గడప గడపకూ సంక్షేమ పథకాలు**

4లో..

**ఆసరా పింఛన్లతో వృద్ధులు, దివ్యాంగులతో పాటు వివిధ వర్గాలకు భరోసా**

**నాటికి, నేటికి పెరిగిన పథకాల సాయం**

**సూర్యాపేట జిల్లాలో తొమ్మిదేండ్లలో 12,254.95 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం**

**సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పేద, బడుగు, బలహీన వర్గాలతోపాటు అర్హులైన ప్రతి కుటుంబానికీ ఏదో ఒక రూపంలో ప్రభుత్వం నుంచి సాయం దక్కుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో ఏ పథకమైనా ప్రజలకు ఊరట కలిగించింది లేదు. పింఛన్ నామమాత్రంగానే ఉండగా వృద్ధులు, దివ్యాంగులు అవస్థలు పడేవారు. స్వరాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా సీఎం కేసీఆర్ పథకాలు రూపొందించి పక్కాగా అమలు చేస్తున్నారు. ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు తదితర పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయి. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే తొమ్మిదేండ్లలో ప్రభుత్వం రూ.12,254.95 కోట్లు ఖర్చు చేసింది. 19,82,217 మందికి వివిధ పథకాల ద్వారా చేయూతనిచ్చింది. తమ బతుకుకు భరోసా కల్పించిన సీఎం కేసీఆర్‌కు సంక్షేమ పథకాలు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

– సూర్యాపేట, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)

### రెండో రోజు 4 నామినేషన్లు

కోదాడ –2, సూర్యాపేట–1, తుంగతుర్తి–1

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజకవర్గాలకు గానూ రెండో రోజు శనివారం 4 నామినేషన్లు దాఖలయ్యాయి. కోదాడలో 2, సూర్యాపేటలో 1, తుంగతుర్తిలో 1 చొప్పున నామినేషన్లు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం 7 నామినేషన్లు రాగా హుజూర్‌నగర్‌లో ఒక్కటి కూడా దాఖలు కాలేదు. – సూర్యాపేట, నవంబర్ 4

# నిశిరాత్రి కరెంట్ హత్యలు

**సమైక్య పాలనలో రాత్రి కరెంట్‌కు బలైన రైతులు**

**నాడు రోజుకు రెండు, మూడు గంటల కరెంట్**

**ఎప్పుడొస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి**

**రాత్రిళ్లు బోరు బాయిల కాడ రైతుల పడిగాపులు**

**కరెంట్ షాక్, పాముకాట్లతో మరణ మృదంగం**

**స్వరాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా**


**నాణ్యమైన కరెంట్‌తో తీరిన కష్టాలు**

**కాంగ్రెస్‌ను నమ్మితే కరంట్ కాట కల్సినట్టే అంటున్న రైతాంగం**

**2010 నుంచి 2014 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 290 మంది మృత్యువాత**

**ఆర్థికంగా కుంగిపోయిన బాధిత కుటుంబాలు**

5లో..



సాగును నమ్ముకున్న రైతుల కష్టాలు సమైక్య పాలనలో అన్నీఇన్నీ కావు. బంగారం లాంటి భూములకు సైతం సాగునీటి వసతి కల్పించలేకపోయిన పాలకులు.. భూగర్భ జలం ఆధారంగానే బోర్లు, బావులతో వ్యవసాయం చేద్దామనుకున్న రైతులకు ఎన్నడూ సరిగ్గా కరెంట్ ఇచ్చింది లేదు. కేవలం రోజుకు రెండు, మూడు గంటల సరఫరా. అదీ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. ఫలితంగా పంటను కాపాడుకునేందుకు నిత్యం రైతుల ఆందోళనలు, ధర్నాలు, సబ్ స్టేషన్ల ముట్టడి కొనసాగుతుండేవి. అర్ధరాత్రి కరెంట్ పాపానికి వందల మంది రైతుల షాక్ గురై, పాము కాట్లతో బాయిల కాడ మృత్యువాత పడ్డారు. 2010 నుంచి 2014 వరకు కేవలం నాలుగేండ్లలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 290 మంది రైతులు ఇలా కన్నుమూశారు. 50 మందికి పైగా దివ్యాంగులుగా మారారు. ఫలితంగా అప్పటి వరకూ ఉన్నంతలో ఎంతో కొంత బాగున్నా ఆయా కుటుంబాలు చీకట్లోకి వెళ్లిపోయాయి. ఇదంతా కాంగ్రెస్ పాలనలో జరిగిందే. మళ్లీ ఇప్పుడు ఎన్నికల సమయాన కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ నాయకులు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుండగా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆనాటి భయానక రోజులను గుర్తు చేసుకుంటూ మండిపడుతున్నారు. కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ కరెంట్ కష్టాలను కొనితెచ్చుకున్నట్టేనని చెప్తున్నారు. యాదాద్రి భువనగిరి, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)